అభ్యున్నతి, సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం దర్పణం పట్టేలా

సీపీఐ ఎన్నికల మేనిఫెస్టో

-వార్త మెయిన్‌లో

మేనిఫెస్టో విడుదలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు **జి. ఓబులేసు**

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 22, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

కడప బరిలో..

త్రిముఖ పోటీ

అభ్యర్థుల ముమ్మర ప్రచారం

- హ్యాట్రిక్ సాధిస్తామన్న ధీమాలో వైసీపీ

- షర్మిలారెడ్డి రాకతో వేడెక్కిన రాజకీయం

- ప్రభుత్వ వ్యతిరేకత కలిసొస్తుందంటున్న కూటమి, కాంగ్రెస్ అభ్యర్థులు

విశాలాంధ్ర-పులివెందుల:
ఎన్నికలు రానే వచ్చాయి.. సమయం కూడా చేరువవుతోంది..నామినేషన్ల ఘట్టం కూడా కొనసాగుతోంది. మరో రెండు రోజుల్లో ఈ గడువు గడువు కూడా ముగియనుంది. 2024 సార్వత్రిక ఎన్నికలు వివిధ రాజకీయపార్టీలు సవాల్‌గా తీసుకున్నాయి. నిన్నమొన్నటి వరకు అధికార ప్రతిపక్ష టీడీపీ మధ్యనే ఉంటుందని అందరూ భావించారు. కానీ రాజన్న వైఎస్ షర్మిలారెడ్డి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏపీ రాజకీయం మరింత వేడెక్కింది. ముఖ్యంగా కడప పార్లమెంటు స్థానాకికి సంబంధించి అధికార, ప్రతిక్ష ఎన్డీఏ కూటమి, ఇండియా కూటమి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఈ దపా కూడా కడప లోక్‌సభకు సంబంధించి అటు ఎన్డీఏ, ఇండి యా కూటమితో పాటు వైసీపీ బరిలో నిలిచాయి. ఎన్డీఏ కూటమి తరుపున టీడీపీ అభ్యర్థిగా భూఫేస్ రెడ్డి, ఇంటియా కూటమి తరుపు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థినిగా వైఎస్ షర్మిలారెడ్డి, అలాగే వైసీపీ తరుపున సిట్టింగ్ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ముచ్చటగా మూడోసారి పోటీకి దిగారు. హ్యాట్రిక్ సాధించాలనే తపనతో వైసీపీ

-2లో

నేరస్థులను చట్టసభలకు

వెళ్లనీయెద్దు

- ప్రతి ఒక్కరిలో న్యాయం కోసం పోరాడే శక్తి ఉండాలి
- నాన్నకు న్యాయం జరగాలనే నా పోరాటం
- భవిష్యత్‌లో ఇలాంటివి జరగకూడదనే నా ఆకాంక్ష: డాక్టర్ సునితారెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె:
చట్టసభలకు నేరస్తులను వెళ్లనీయెద్దు.. అలాగే ప్రతి ఒక్కరి లోనూ న్యాయం కోసం పోరాడే శక్తి ఉండాలి, నాన్నకు న్యాయం జరగాలనేదే నా పోరాటం.. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరుగకూడదనేదే నా ఆకాంక్ష అని మాజీ మంత్రి వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి అన్నారు. వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆమె పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి, పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ద్రువకుమార్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా సునితారెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటివల బస్సు యాత్రలో జగనన్న మీద డబ్బులు ఇవ్వలేదనే కారణంతో పిల్లవాడు రాయిని విసరడం జరిగిందని చెప్పారు. జగనన్నపై రాయి విసరాడనే నేపంతో పిల్లవాడుపై పోలీసులు హత్యాయత్నం కింద నాన్ బెయిలబుల్ కేసును పెట్టి జైలుకు

-2లో

కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లలో

పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అబిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:
పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అబిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను జిల్లా కలెక్టర్ అబిషిక్త్ కిషోర్, ఎస్.పి కృష్ణారావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అబిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ

-3లో

మోహినీ అలంకారంలో జగన్మోహనుడు

వార్త-5లో

నేడు డాక్టర్ కుంచం నామినేషన్

విశాలాంధ్ర-పులివెందుల: కడప లోక్‌సభ అభ్యర్థిగా రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. తన నామినేషన్ దాఖలు చేయడానికి కడప పార్ల మెంటు పరిధిలోని ప్రజలు తండోప తండాలుగా తరలిరావాలంటూ ఆయన పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమ నాయకుడిగా పేరుందన్నా రు. రాయలసీమ ప్రజల ఆకాంక్ష మేరకు తాను కడప లోక్‌సభకు పోటీ చేస్తున్నానన్నారు. ప్రత్యేక రాష్ట్రం సీమ వాసుల చిరకాల ఆకాంక్ష అన్నారు. ప్రజాబలం ఉన్న తమ వంటి ఉద్యమ నాయకుడు విజయం సాధించాల్సిన చారిత్రక ఉందన్నారు. సీమ సమస్యలను ఢిల్లీ పెద్దలకు వినిపిస్తానని తెలిపారు. అందుకే తాను రాయలసీమ రాష్ట్ర సమితి తరుపున ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నానని, ఈ కార్యక్రమానికి ప్రజలు తరలిరావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

చక్రాయపేట మండలంలో కాంగ్రెస్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర- వేంపల్లె: పులి వెందుల నియో జకవర్గం చక్రా యపేట మండ లంలో ఆదివారం కాంగ్రెస్ నాయ కు లు సుడిగాలి పర్యటన చేశా రు. ఆ మేరకు పీసీసీ మీడి యా చైర్మన్ తులసిరెడ్డి, మాజీ మంత్రి వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి, పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డిలు గండిక్షేత్రం, అద్దాలమర్రి చెరువు కాం పల్లె కుమార కాల్వ సిద్దారెడ్డి గారిపల్లె తక్కళ్ళపల్లె కల్లూరిపల్లె తదితర గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా విచ్చేసిన వారికి ఆయా ప్రాంత పజలు కాంగ్రెస్ నాయకులకు బ్రహ్మ రథం పట్టారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి షర్మిలా రెడ్డిని పులివెందుల కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ధ్రువ కుమార్ రెడ్డిని గెలిపించాలని తులసిరెడ్డి సునీత రెడ్డి వారు ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ చేస్తుందని,, మహా లక్ష్మీ పథకం కింద ప్రతి పేద మహిళల ఖాతాలో 8333 వేల రూపాయలు ప్రతి నెల వేస్తుందని, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తుం దని, 5 లక్షల రూపాయలతో పేదలకు ఇళ్ళు నిర్మించి ఇస్తుందని, వృద్ధుల కు వితం తువులకు 4 వేల రూపాయలు వికలాంగులుగులకు రూ.6వేలు ప్రతినెల ఇస్తుందని వారు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - మైలవరం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర టీడీపీ కార్యదర్శిజంబాపురం రమణరెడ్డి, బీజేపీ రాష్ట్ర నేత గోవర్ధన్ రెడ్డి అన్నారు.ఆదివారం ఉదయం మండలంలోని రామచం ద్రాయ పల్లె, మద్దిరెడ్డి పల్లె, లింగాపురం, నేలనూతల, గురప్పని కొట్టాల గ్రామాలలో జమ్మల మడుగు నియోజకవర్గం ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి మరియు కడప పార్లమెంట్ కూటమి ఎంపి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి తరుపున ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగారమణ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ములో అవినీతి పరిపాలన కొనసాగు తుందని ఆరోపించారు. ఆదినారా యణ రెడ్డి కి కమలం గుర్తుకు, సుబ్బారామిరెడ్డి సైకిల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నేతలు సూర్యాపేద్దిరాజు యాదవ్, కొండయ్య,మండల క్లస్టర్ ఇంచార్జి రాజారెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్,మల్లెల రవీంద్ర రెడ్డి, నిలికంఠ రెడ్డి, వేంపలాకు బాలరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : కడప జిల్లా బి.కోడూరు మండలం ఖత్రంపేట దగ్గర మోటారు సైకిల్ అదుపుతప్పి బోల్తా పడ టంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. బద్వేలు పట్టణంలోని శివానగర్‌కు చెందిన మహబూబ్ బాషా పనినిమిత్తం భార్యతో కలిసి పోరుమామిళ్ళకు మోటారు సైకిల్‌పై వచ్చి తిరిగి వెళ్తుండగా ఖత్రంపేట దగ్గర మోటారు సైకిల్ అదుపు తప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మహబూబ్ బాషా అక్కడికక్కడే మృతి చెందగా, భార్యకు గాయాలయ్యాయి. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం పోరుమామిళ్ళ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా బి.కోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జగనన్నను మరోసారి సిఎంగా గెలిపిద్దాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి ని మరోసారి సిఎం చేసి రుణం తీర్చుకుందామని అన్నమ య్య జిల్లా వ్యవసా య సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, బిసి నాయకులు కొరెడ్డి శిద్దయ్య విస్తృత ప్రచారం చేపట్టారు.ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అద్వర్యంలో ఆదివారం ఉదయం ఓబనపల్లి గ్రామపంచాయతీ లోని ఒ.కొత్తపల్లి, వడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో విస్తృ తంగా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ఆప్యా యంగా పలకరించి జగనన్న పథకాలకు సంబం ధించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చా రు. జగనన్న కు తోడుగా నిలబ డాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జెడ్పిటిసి పి.రత్నమ్మ, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు,డివి రమణ, సింగమాల వినోద్ కుమార్, పెనుగొండ సుబ్బరాయుడు, దొంతిరెడ్డి రాజారెడ్డి, చలంపాలెం సరస్వతి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేరస్తులను చట్టసభలకు వెళ్లనీయొద్దు

(మొదటి పేజీ తరువాయి) వంచంచా రన్నారు. పులివెందుల నియో జకవర్గంలోని మురారిచింతల గ్రామంలో వృద్ధ దంపతులపై వైసీపీ నాయకులు దాడి చేస్తే అలాంటి వారిపై మాత్రం బెయిలబుల్ కేసు పెట్టడం ఎంత వరకు న్యాయమో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.. బెయిలబుల్ కేసు పెట్టడం వల్ల వృద్ధ దంపతులపై దాడి చేసిన వ్యక్తులు దర్జాగా బయట తిరుగు తున్నట్లు చెప్పారు. మురారిచింతల దాడి విషయం తాను బయటికి తేవడంతో అవినాష్ రెడ్డికి, వైసీపీ పార్టీకి భయం పట్టుకుంది అన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఎవరూ దాడులు చేయవద్దని కార్యకర్తలకు వైసీపీ పార్టీ ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. అన్యాయం జరుగుతుందని గొంతు అరిచి చెప్పుతుండడంతో వైసీపీ భయంతో వణుకు తున్నట్లు చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోసం పని చేసిన వివేకానంద రెడ్డి పైన మమకారం, అభిమానం ఉన్న విషయం స్పష్టంగా కనిపిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసే వారికి కొన్ని నిబంధనలు ఉన్నాయని చెప్పారు. పోటీ చేసే వ్యక్తులకు సంబం ధించి క్రిమినల్ కేసులు ఉంటే అభ్యర్థి ఆ విషయాన్ని అఫిడవిట్ లో పొందుపర చాలని చెప్పారు. కాని ఆ నిబంధనలను అవినాష్ రెడ్డి, వైసీపీ పార్టీ పాటిం చడం లేదన్నారు. అటువంటి వ్యక్తికి వైసీపీ పార్టీ ఎందుకు టికెట్ ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు. నామినేషన్ వేసిన 48 గంటల్లో లోగా లోకల్, నేషనల్ వార్త పత్రికలో ఇవ్వాలని ఆదేశాలు ఉన్నట్లు చెప్పారు. వైసీపీ చెందిన అభ్యర్థుల క్రిమి నల్ సమాచారాన్ని పార్టీ వైబ్ సైట్ లో, సోషల్ మీడి యాలో పెట్టారా అని జగ నన్నను ఆమె ప్రశ్నించా రు. అభ్యర్థుల నేర చరిత్ర ప్రజలకు తెలియాలనే నిబంధనలు ఎన్నికల నిబంధనలో ఉందన్నారు. హత్యలో నిందితుల వైపు ఉంటారా లేక ధర్మం వైపు ఉంటారో ప్రజలే నిర్ణయించు కోవాలి అన్నారు. 40 సంవత్సరాలు పాటు కష్టపడి పని చేసిన వివేకానంద రెడ్డి ఆత్మకు సమాధానం చెప్పాలని కోరారు. ఓటు న్యాయం, ధర్మం కోసం వేయాలని కోరారు.

కడప ఎంపిగా షర్మిలా రెడ్డికి, పులివెందుల ఎమ్మెల్యేగా ధృవకుమార్ రెడ్డిలు పోటీ చేస్తున్నారని కాబట్టి ఇద్దరికి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కురుక్షేత్ర మహాసంగ్రామంలో ఒకవైపు ఇండియా కూటమి మరొకవైపు దుష్ట చతుష్టయ పార్టీలు మోహరించి ఉన్నట్లు చెప్పారు. ఈ దుష్ట చతుష్టయ పార్టీలు 10 సంవత్సరాలుగా అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పరిపాలన చేస్తు న్నట్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ అప్పులు, అరాచకా, అవినీతి, గంజాయి, జూదాంధ్ర ప్రదేశ్ గా మారినట్లు చెప్పారు. మళ్లీ ఇందిరమ్మ, రాజన్న రాజ్యం రావాలం టే కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిం చాల్సిందిగా ఆయన కోరారు.

..కడప బరిలో త్రిముఖ పోటీ

(మొదటి పేజీ తరువాయి) భావిస్తోంది. కానీ ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసొస్తుందనే భావనతో ఎన్డీఏ, ఇండియా కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ తరుపున వైఎస్ షర్మిలారెడ్డి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడంతో రాజకయం రసవత్తరం గా సాగు తోంది. 1953లో కడప పార్లమెంటు స్థానం ఏర్పడిం ది. ఇప్పటి వరకు ఉప ఎన్నికతో సహ మొత్తం 19సార్లు పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. ఇందులో నాలుగు పర్యాయాలు కమ్యూనిస్టు పార్టీ, మూడు సార్లు వైసీపీ, ఒక్కసారి తెలుగుదేశంపార్టీ, మిగిలిన అన్నిటా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు విజయం సాధించా రు. కడప పార్లమెంటు పరిధిలో కడప, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలా పురం, మైదు కూరు, బద్వేల్ నియోజకవర్గాలు వస్తా_యి. జమ్మల ముగుడు వాసిగా భూపేష్‌రెడ్డి పోటీ చేస్తుండగా పులి వెందుల వాసులుగా అది కూడా దాయాదులుగా షర్మిలారెడ్డి, అవినాష్‌రెడ్డి రంగంలో నిలిచారు. ఇంత వరకు మాజీ మంత్రి వివేకానం దరెడ్డి హత్య విషయంలో న్యాయం జరుగలేదంటూ వివేకా కుమార్తె సునీతారెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థిని షర్మిలారెడ్డిలు తెరపైకి తీసుకొచ్చారు. దీంతో వైసీపీకి కొంత డ్యామేజీ అన్న అంశం చర్చ నడుస్తోంది. యోగియోగి కలుకుంటూ బూడిదే అన్న చందంగా దాయాదుల మధ్య పోటీ నడవటం తమకే అచ్చొచ్చే అంశంగా తెలుగుదేశంపార్టీ అంచనా వేస్తోంది. ఈ పరిణామ క్రమంలో ఆయా పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరుమీద నడకగా మారింది. ఇక ప్రభుత్వం వ్యతి రేకను తూలనాడుతూ టీడీపీ ఎన్నికల ప్రచారం హో రెత్తిస్తోంది. సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అంటూ వైసీపీ ప్రచారం ముమ్మరం చేసింది. కాంగ్రెస్‌పార్టీ కూడా విభజన అంశాలు తెరపైకి తీసుకువచ్చింది. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు పోలవరం, రాజధాని నిర్మాణంతో పాటు ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, అలాగే పంట నష్టం జరిగిన నెలరోజుల లోపే పరిహారం ఇస్తా మంటూ ఆ పార్టీ ప్రచారం జోరుగా సాగిస్తోంది.

టీడీపీ కూడా సూపర్ సిక్స్ పథకాలను ప్రజాక్షేత్రం లోకి తీసుకెళ్లు ప్రచారం సాగిస్తోంది. వైసీపీ కూడా గత నవరత్నాలను ప్రజలోకి తీసుకెళుతూ ప్రచారం చేస్తోంది. అయితే ఎంపీ అభ్యర్థుల విజయాలకు జమ్మలమడుగు, పులివెందుల నియోజకవర్గంలోని ఓటర్లే కీలకంగా మారునున్నా యని సామాజిక విశ్లేష కులు చెబుతు న్నారు. ఈ మాటకొస్తే జమ్మల మడుగ వాసిగా భూపేష్‌రెడ్డి, పులివెందుల వాసులు గా షర్మి లారెడ్డి, అవినాష్‌రెడ్డిలు ఉన్నారు. ఈ లెక్కన బేరీజు వేసుకుం టే ఇద్దరు నేతలు పులివెందుల వాసు లు కావడంతో ఎన్నిక ఉత్కంఠతకు తెరలేపుతోంది. ఏది ఏమైనా ఈ దఫా కడప లోక్‌సభ బరిలో ఆ ముగ్గురి మధ్యన పోటీ రసవత్తరంగా సాగుతోంది. మరి ఓటరు తీర్పు కోసం వేచిచూద్దాం.

ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మున్సిపాలిటీ లోని శ్రీకృష్ణదేవరాయ నగర్ 17 18 వార్డులలో వార్డు ఇన్చార్జ్ బసవి శ్రీనివాసులు ఆధ్వర్యంలోఎన్డిఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న కు కమలం గుర్తు మీద ఓటు వెయ్యాలనీ కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తు మీద ఓటు వేయాలని గడపగడపకు వెళ్లి ఆదివారం ప్రజలను కోరుకోవడం జరిగినది ప్రజలు ఎన్డీఏ కూటమికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. చాలా సంతోషంగా ఓటు వేస్తామని తెలియపరుస్తున్నారు. ఈ ప్రచారంలో జన సేన పార్టీ సమన్వయకర్త బసవి రమేష్ తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ యంగ్ డైనమిక్ లీడర్ రితీష్ రెడ్డితెలుగుదేశం పార్టీ బసవి శ్రీనివాసులు మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగళరెడ్డి లాయర్ మువ్వ నరసింహులు జన సైనికులు రమేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేశారు.

అభివృద్ధిని చూసి ఆకర్షితులమయ్యాం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ పరిధిలోని ముద్దనూరు మండలం బడుగు వారి పల్లె, ఆరవేటిపల్లె, బొందలకుంట, ఉమారెడ్డిపల్లె గ్రామాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు ఆదివారం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఆదినారాయణరెడ్డి వీరికి కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. అన్నివిధాలుగా సముచిత స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా వారికి ఆది హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లా డుతూ మంత్రిగా, ఎమ్మెల్యేగా తన హయాం లో ఆదినారాయ ణరెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితు లమై ఈ ఎన్నికల్లో ఆయన విజయానికి తమవంతు కృషి చేయా లన్న సంకల్పంతో బీజేపీలో చేరామన్నారు.

ప్రశాంతంగా ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లి ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఆరవ తరగతి లో ప్రవేశాల కొరకు జరిగినప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశాల కొరకు 109 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 87 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. 22 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు తెలియజేశారు. ప్రవేశ పరీక్షల నిర్వాహణకు చీఫ్ సూపరింటెండ్ దిలీప్ కుమార్ డిపార్టెం టల్ అధికారిగా ఎంఈఓ 2 శ్రీనివాసులు వ్యవహరించారన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా పరీక్షలు పకడ్బందీగా సజావుగా నిర్వహించినట్లు తెలిపారు.

ఐవియఫ్‌తో పండంటి బిడ్డకు జన్మ

- 12 ఏళ్ళతరువాత తల్లిదండ్రుల్లో వెల్లివిరిసిన ఆనందం
- డాక్టర్ శిరీష్‌కు కృతజ్ఞతలు తెలిపిన తలిదండ్రులు

విశాలాంధ్ర - కడప : డాక్టర్ శిరీష ఐవిఎఫ్ నందు సంతాన లేమికి సత్ఫలితాలు వచ్చాయని డాక్టర్ శిరీష ఆదివారం విశాలాంధ్ర తో మాట్లాడుతూ సంతాన లేమికి మా హాస్పిటల్ నందు రాయల సీమ లోనే మొట్టమొదటి సారి గా వీడియో స్పెర్మ్ అనలైజర్ పద్దతి(ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్)ద్వారా సంతాన లేమికి గల కారణాలను మరియు తగిన చికిత్సలు సులభంగా చేయగల అధునాతన కృత్రిమ మేధత్ కూడిన పరికరాలు డాక్టర్ శిరీష ఐవిఎఫ్ నందు కలవని కడప మరియు పరిసరప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వివాహమైన 12 ఏళ్ల తర్వాత పండంటి బిడ్డకు జన్మ నిచ్చిన ఆ తల్లిదండ్రుల్లో ఆనందం వెల్లి విరిసింది . ఐ వి ఎఫ్ ద్వారా బిడ్డకు జన్మనిచ్చిన వారు కడపలో డాక్టర్ శిరీషను కు కృతజ్ఞ తలు తెలిపారు. పులివెందు ల కు చెందిన ఎస్ కె. మస్తానీ, షేక్.ఖాదర్ కు పెళ్లి అయి 12 సంవత్సరాలు అయింది. పిల్లలు కలుగక పోగా తిరుపతి, చెన్నై, బెంగుళూరుకు వెళ్లి దాదాపు అన్ని ఉన్న ప్రయత్నాలు చేసినా ఫలితం దక్కలేదు.చివరకు నాగరాజు పేట లోని డాక్టర్ శిరీష ఐవిఎఫ్ గురించి ఖాదర్ దంప తులు తెలుసుకున్నారు .డాక్టర్.శిరీష ను సంప్రదించి ఐ వి ఎఫ్ కు ట్రీట్మెంట్ తీసుకొన్నారు. ఒక సంవత్స రం తిరగక ముందే పం డట్టి ఆడబిడ్డకు ఆమె జన్మనిచ్చింది.ఎస్ కె.మస్తానీ డాక్టర్.శిరీష ఐ వి ఎఫ్ హాస్పిటల్ కు వచ్చి డాక్టర్ శిరిషకు మరియు సిబ్బం దికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

కల్లూరు వారి ఇంట వివాహ సందడి

పెద్ద సంఖ్యలో హాజరైన కె.శ్రీను ఆప్తులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికకు చెందిన టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు కె.శ్రీనివా సులు రెడ్డి సోదరుడైన కె.చంద్ర ఓబుల్‌రెడ్డి సరోజినీ దేవి దంపతుల కుమారుడైన కార్తీక్ రెడ్డి వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. శ్రీనివాసులురెడ్డి సోదరులు వ్యాపార రీత్యా చెన్నైలో స్థిరపడి ఉండడం, కె.శ్రీను రాజకీయంగా తొలి నుండి టీడీపీ పక్షాన వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ వివాహ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా హాజరయ్యా రు. ఈ ప్రాంతంలోని వ్యాపార, వాణిజ్య వర్గాలకు చెందిన పలువురితో పాటు కె.శ్రీను మిత్రు లు, సన్నిహి తులు, హితులు, శ్రేయో భిలా షులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవ రులైన కార్తీక్‌రెడ్డి, భువ నలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణ రెడ్డి, మాజీ మంత్రి ఆదినారా యణరెడ్డి సతీమణి అరుణమ్మ, కమలాపురం టీడీపీ యువనేత పుత్తా లక్ష్మీరెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆహుతులకు కల్లూరు సోదరు లు పెద్ద ఎత్తున విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

టీడీపీ అధికారంలోకి రాగానే 4000 పెన్షన్ అందజేత

విశాలాంధ్ర-అట్లూరు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 4000 పెన్షన్ దారులకు పింఛన్ అందజేయడం జరుగుతుందని ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తెలుగుదేశం పార్టీ క్రియాశీల నాయకులు మంచూరి సూర్యనారాయణ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ అరవ. శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సందర్భంగా వారు విశాలాంధ్ర విలేకరితో ఫోన్లో మాట్లాడుతూ జూ లై 4న ఎన్నికల ఫలితాలు వచ్చి అందరి ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సీఎం గా చంద్రబాబు అయిన వెంటనే ఏప్రిల్ నెలకు 1000 రూ పాయలు మే నెల 1000 రూపాయలు జూన్ నెలకి 1000 రూపాయలు కలిపి జూలైలో 7000 రూపాయలు ప్రతి పెన్షన్దారులకి ఇంటింటికి సచివాల య సిబ్బంది ద్వారా సంఘమిత్ర ద్వారా చేరవేస్తారని అలాగే వాలంటరీ వ్యవస్థను కొనసాగి స్తామని తమ అధినేత చంద్రబాబు ప్రకటించారని పేర్కొన్నారు. ఇందుకు భరో సాగా తెలుగుదేశం పార్టీ ఏప్రిల్ నుంచి అం టే ఈ నెల నుంచే 4000 పెన్షన్ ఇవ్వాలని ప్రకటిం చింది. ఏప్రిల్ 1000 మే నెలకి 1000 జూన్ నెలకి కలిపి జూలైలో రూ.7000 ప్రతి పెన్షన్ దారునికి ఇంటికి చేరువేస్తామని ప్రకటించా రని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంట నే అన్నా క్యాంటీన్లు సంఘ మిత్రాలు ప్రతి మేజర్ పట్టణంలో పెట్టి పేదవాడి కడుపు నింపుదామని తెలిపారు. ప్రతి ఎలక్షన్ కు ఏదో ఒక కుట్రతో సీఎం జగన్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అన్నారు.

..పటిష్ట ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి) భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై దృష్టి సారించి త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లలో విద్యుత్ సౌకర్యం, సీసీటీవీ కెమెరాలను అమర్చడంతో పాటు బ్యారికేడింగ్ పటిష్టంగా ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో టేబుళ్ల ఏర్పాటు, రాజకీయ పార్టీల ఏజెంట్లు కూర్చునేందుకు చుట్టూ బారికేడింగ్, అభ్యర్థులు, ఏజెంట్లు వచ్చి వెళ్లేందుకు ప్రత్యేక దారి, రిసెప్షన్ సెంటర్, తదితర ఏర్పాట్లను ఈ సి సూచించిన నిబంధనల మేరకు ప్రణాళిక బద్ధంగా ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల న్నారు. జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ... స్ట్రాంగ్ రూముల దగ్గర కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో నిరంతర నిఘా ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ సరళి పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఏఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, ఆర్డీవోలు, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుట్లంపల్లి ఇంట కేశఖండన ఉత్సవం

విశాలాంధ్ర- అట్లూరు : స్థానిక అట్లూరు గ్రామంలో నివాసం ఉంటున్న పుట్లంపల్లి వెంకట య్యా గారి మనవళ్ల వెంకట సాయి, వెంకట సురేంద్ర కేశఖండన ఉత్సవం సందర్భంగా ఆదివారం బ్రహ్మంగారి మఠం మండలంలోని బ్రహ్మం గారిమఠం గ్రామ పోలేరమ్మ సన్నిధిలో ఘనంగా జరిగింది. పుట్లంపల్లి కుటుం బీకులు రజక రంగంలో స్థిరపడి ఉన్న నేపథ్యంలో అలాగే పుట్లంపల్లి వెంకటయ్య రాజకీయంగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా వ్యవహరిస్తూ అట్లూరు తెలుగు యువత అధ్యక్షులు బొవిళ్ళ జయ కృష్ణారెడ్డి, ఈటె మస్తానయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవకి ముఖ్య అనుచరుడుగా గుర్తింపు పొంది ఉన్నారు. కేశఖండన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల జయకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ శేషఖండన కార్యక్రమానికి పలువురు రాజకీయ రంగానికి చెందిన ప్రముఖులు హాజరై చిన్నారి వెంకట సాయి, వెంకట సురేంద్రలను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్ర మంలో బోవిల్ల చిన్నపరెడ్డి, గంగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, పాతట్లూరు ఈశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డి, కృష్ణారెడ్డి, దేవర వెంకటేష్, కాసల కోనయ్య, అట్లూరు సంజీవ్, కాసల టైలర్ ఐవార య్య, అట్లూరు రాజా, అలాగే బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని దీవించి విందు భోజనం ఆరగించారు.

టీడీపీ నేతలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి మండలం మాధవరం గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు సైకం రమేష్ రెడ్డి, ఒదివేటి సుదర్శన్ రెడ్డి,భూషణ రెడ్డి, గంగిరెడ్డి,వెంకట్రామి రెడ్డి, గంగయ్య,సాయి,అశ్వత్థామ,ప్రసాద్ లు,వారి అనుచర వర్గం పెద్దయెత్తున తెలుగుదేశం పార్టీని వీడి ఆదివారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీ లో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానిం చారు.పార్టీలో తగిన గుర్తింపు, విలువ ఇస్తామన్నారు. అభివృద్ధిని చూసి పార్టీలో చేరాం....: జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరామని నూతనంగా పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి , జెడ్ పి టి సి వెంకటేశ్వర్రెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్,దివాన్, ఎంపీటీసీలు విశ్వనాథ నాయుడు, రామ్మోహన్ నాయుడు,గంగిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

కదిరివారిపల్లెలో చైర్మన్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కదిరివారిపల్లె గ్రామంలో ఆదివారం ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి వైసీపీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయడం ద్వారా ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని, ఎంపీగా అవినాష్‌రెడ్డిని మరోమారు గెలిపించి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని వినతి చేశారు. గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు చైర్మన్‌కు సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ పలువురు అనారోగ్య కారణాల రీత్యా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన హేమనవర్మ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని రాజ్ కన్వెన్షన్ సెంటర్ లో ఓబు లవారిపల్లి మండలంలోని గోవిందంపల్లికి చెందిన జగదాభి శివరాజు, అఖిల వివాహానికి వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, సహదేవరెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య, యువ నాయకులు కంపరాజు నాగేంద్రరాజు, గంగురాజు దక్షిరాజు, కుమార్ రాజు, తదిత రులు పాల్గొని జీవిత కాలం అన్యోన్యంగా నడుచుకుని పండంటి కాపురాన్ని కొనసాగిం చాలని పచ్చని పెళ్లి పందిరిలో వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

జన హృదయ నేత సీఎం జగన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గత ప్రభుత్వం చేయని మంచిని చేసి చూపించిన జన హృదయ నేత మన జగనన్నే అని కొనియాడా రు. అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం 14 వ వార్డులో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి సతిమణి గడికోట శివ లలిత ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాష,అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ తో పాటు స్థానిక వార్డు వైఎస్సార్ సిపి శ్రేణులతో కలిసి ఇంటింటికి ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ,ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు.ఈ కార్యక్రమంలో కౌన్సలర్లు సాధాక్ అలీ,రౌనక్,షబ్బీర్ ,రియాజ్, దిన్నెపాడు రవి రాజు,మాజీ కో ఆప్షన్ సభ్యులు జాఫర్ అలీ ఖాన్,వైఎస్సార్ సిపి నాయకులు కొత్తపల్లి ఇంతియాజ్,దేవేంద్ర(విక్కి),దర్బార్,రాయచో టి వైకాప యువజన విభాగం కార్యదర్శి బేపారి జబివుల్లా ఖాన్,బేపారి అర్షద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

విశాలాంధ్ర-గాలివీడు : రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి విజయానికి ఐక్యంగా కృషి చేస్తామని గాలివీడు జనసేన మండల అధ్యక్షుడు షేక్ బాబ్జి తెలిపారు. ఉమ్మడి కడపజిల్లా కోఆర్డినేటర్ సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాయచోటి నియోజక వర్గ ఎన్నికల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.అందులో భాగంగా షేక్ బాబ్జి,కసరపు ప్రదీప్ రాయల్,కల్లూరు బాదుల్లా,ఓబులశెట్టి సంజీవ,బుద్దా నాగభూష ణ లను సమన్వయ కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారన్నారు. టీడీపీ,బీజేపీ నాయకు లు, పార్టీ శ్రేణులతో సమన్వయంగా కలసి కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-కొండాపురం: తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ఆదివారం చంద్రబాబు బాబు నాయుడు చేతుల మీదుగా బీ-ఫారం అందుకోవడంతో తెలుగుదేశం పార్టీ కొండాపురం క్లస్టర్ ఇంచార్జ్ గోరుశెట్టి బాబు ముద్దనూరు మండలం మంగపట్నం వద్ద గల మానసిక వికలాంగుల ఆశ్రమం నందు బియ్యం, కందిపప్పు, గోధుమపిండి, సబ్బులు, బిస్కెట్ లు, వంట నూనె తదితర సుమారు 12 వేల విలువ గల వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భూపేష్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సత్య కుమార్, నాగేంద్ర, ముని ఆంజనేయులు పాల్గొన్నారు.

వరదకు బి-ఫారం అందించిన చంద్రబాబు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డికి మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదివారం తాడేపల్లిలో తెలుగుదేశం పార్టీ బి-ఫారం అందించారు. ఈ సంధర్భంగా ప్రొద్దుటూరు రాజకీయ పరిస్థితులపై చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు పోవాలని, అనుసరించాల్సిన ఎన్నికల్లోపు అనుసరించిన వ్యూహాలపై చంద్రబాబు పలు సూచనలు అందజేశారు.

టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి
వరద కుటుంబ సభ్యులు ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ను గెలిపించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు మెట్టుపల్లె అనురాధ, అరుణ, నంద్యాల మీనా, ఛమేలి వసంత కోమల్, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి సతీమణి జ్యోతి తదితరులు ప్రొద్దుటూరు పరిధిలోని హౌసింగ్ బోర్డులో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముఖ్యమంత్రిగా చంద్ర బాబు నాయుడు అయితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దొడియం వెంకటసుబ్బారెడ్డి, మాసనపల్లె నాగేష్, బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం లో ద్వారక నగర్‌లో మాధవి నివాసం వద్ద ఆదివారం వైసిపి నుండి టిడిపిలోకి భారీ చేరికలు.కడప నగరంలోని 2 డివిజన్ లోని తిలక్ నగర్, బెస్త కాలనీ సంబంధించిన పొట్టదుర్తి వెంకట రమణ ఆధ్వర్యంలో 150 కుటుంబాలు టీడీపీ లోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా కడప నియోజకవర్గ అభ్యర్థి ఆర్ మాధవి రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకతతో పెద్ద యెత్తున మహిళలు తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులయ్యారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో గోవర్దన్ రెడ్డి, లొమాద మోహన్, పాత కడప కృష్ణా రెడ్డి ,అవుల వెంకటేష్, భాస్కర్,రెడ్డయ్య, రామకృష్ణ,సుబ్బయ్య, పాల్గొన్నారు.

బాకరాపుంలో వైసీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల పట్టణ పరిధిలోని బాకరాపురంలో ఆదివారం వైసీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన గడప గడపకు వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో సీఎం జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. నవరత్నాలకు రాష్ట్ర వ్యాప్తంగా విశేష స్పందల లభించిందన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు కూడా మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జగన్ పాలనలో రైతులు, మహిళలు, ఉపాధ్యా, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, వ్యాపారులు అందరూ లబ్ధిపొందారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ కూడా అన్యాయం జరుగలేదని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. జగన్, అవినాష్ రెడ్డిలు భారీ మెజారిటీతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమం లో ఆయన వెంట కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోపట్నూతలలో: లింగాల మండలం లోపట్నూతల గ్రామంలో ఆదివారం వైసీపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం నిమిత్తం విచ్చేసిన మండల వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డికి ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలల్లో పులివెందుల అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరఆ అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా సీఎం జగన్ సంక్షేమ పాలన సాగించారన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్దిచేకూరిందన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో జగన్ సంక్షేమ సారధిగా పేరు తెచ్చుకున్నారన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ గాలి బలంగా వీస్తోందన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

ఉపాధ్యాయులే మూలస్థంబాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురాళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల 1980-83 సంవత్సరాల విద్యార్థులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత మహకవి సాయి పీఠం టెన్త్‌క్లాస్ బ్యాచ్ అధ్యక్షుడు గానుగపెంట హనుమంతరావు మాట్లాడు తూ ప్రపంచంలో గురువులు కంటే మహోన్నత వ్యక్తి ఎవరు లేరని, ఎంతటి పదవిలో ఉన్న ఎంతటి గొప్పవాడైన గురువులకు శిష్యుడేనని ఆయన పేర్కొన్నారు. విద్య సమాజంలో ఏదైన ఉపయోగం లేదని గురువులే విద్యకు నాలుగు స్థంబాలాంటి వారని ఆయన పేర్కొన్నారు. ఈ పాఠశాలలో 40సంవత్సరాలు ఉపాధ్యాయునిగా పనిచేశాన ని, పూర్వ విద్యార్థులు ఆయనకు సన్మానం చేయడం గర్వకారణంగా ఉందని, విద్యా బోధనలో విద్యార్థులో ఎంతె ప్రయోజకులయ్యారని, విద్యార్థులు మంచి పొజిషన్‌లో ఉండటం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ముందుగా సమావేశానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సరస్వతి దేవి చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టి ఈ సమావేశంలో గతంలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాదాపు 100మంది గతంలో పనిచేసిన ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పాఠశాలలో చదివి సివిల్, ఐఏఎస్‌కు సెలెక్ట్ అయిన శ్రీనివాస్, ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ విజయ్‌కుమార్‌ను ఘణంగా సత్కరించారు.

కూటమితోనే సుపరిపాలన

రోషన్న, భూపేష్‌కి అండగా నిలవాలని వినతి

విశాలాంధ్ర-అట్లూరు : జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు విజయం సాధించడం ద్వారా రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన సాధ్యమవుతుందని మండల పార్టీ సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, తెలుగు యువత అధ్యక్షులు బొవిళ్ళ జయ కృష్ణారెడ్డి ఉన్నారు. ఆదివారం అట్లూరు క్రాస్ రోడ్ లోని గాండ్లపల్లె, తుడూరు, మద్దూరు, చండువాయి, చెర్లోపల్లి, ఉప్పుటూరు, ఎల్లు గారి పల్లి, కాలనీల లో కూటమి శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో చేకూరు ప్రయోజనాలను వివరించి వివరించడంతో పాటు బద్వేల్ ఉమ్మడి కూటమిఅసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న కు కమలం గుర్తుపై, కడప పార్లమెంట్ ఓటమిఅభ్యర్థి చదిపిరాల భూపేష్ రెడ్డి గారికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజక వర్గంలో కూటమి అభ్యర్థుల విజయంతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పనసాధ్యమవుతుం దన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, వరికుంట సర్పంచ్ రమణ,జనసేన నాయకులు తప్పెట గంగిరెడ్డి, శివయ్య స్వామి, ఆంజనేయులు,పొత్తపినరసింహ, ఈశ్వరయ్య, కాసల కోనయ్య, సుధాకర్ రెడ్డి, గంగిరెడ్డి, రాధాకృష్ణారెడ్డి చిలిపి కృష్ణారెడ్డి, సంజీవ్, మస్తానయ్య, లక్ష్మీ నర్సారెడ్డి, నరసారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఈరిగోపాలయ్య శివరాం రెడ్డి, కాసల టైలర్ ఐవారయ్య, బ్యాంక్ కృష్ణయ్య, అట్లురురాజా, కోటపాటి పెంచలయ్య, పాటు తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఆదిత్య హృదయ హోమము

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ అగస్తేశ్వర ఆలయంలో నేడు ఉదయం 9గంటలకు విశేషంగా ఆదిత్య హృదయ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదిత్య హృదయమును అగస్త్యుల వారు దుష్టసంహరణార్థం, యుద్ధ విజయార్థం, ఆరోగ్యార్థం రాముల వారికి భోధించారని, కావున ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు విజయం వరించడానికి తాను సొంత నిధులతో ఆదిత్య హోమము నిర్వహిస్తున్నట్లు చైర్మెన్ రఘురామిరెడ్డి తెలిపారు.

ప్రవీణ్‌ను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డిని ఆదివారం తన స్వగృహంలో పలువురు టీడీపీ నాయకులు కలిశారు. 41వ వార్డు శూలం శివప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, కల్లూరు నరసింహరావు, మెరువా మూర్తి, 37 వార్డు పొట్టిపాటి గంగాధర్, 8వ వార్డు సురసుర శ్రీనివాసులు, పెన్నానగర్ మజీద్, 6వ వార్డు తమ్మిశెట్టి శ్రీనివాసులు ప్రవీణ్‌కుమార్ రెడ్డిని కలిశారు.

చంద్రబాబు సమక్షంలో చేరిన బి.మఠం నాయకులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీఈపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో బి.మఠం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి ప్రధాన అనుచరుడైన ఎస్సార్ శ్రీనివాసుల రెడ్డి తన అనుచరులతో కలిసి విజయవాడలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సంధర్భంగా మండలంలో పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్నికలలో మైదుకూరు కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో పోతులూరయ్య, భోగిరెడ్డి పురుషోత్తం రెడ్డి, శివయ్యయాదవ్, సురేందర్‌రెడ్డి మరికొంతమంది పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో టిడిపిమండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు లెక్కల రామసుబ్బారెడ్డి, పోలి రెడ్డి, పట్టాభి, నాయుడు, కానాల మల్లికార్జున రెడ్డి, వెంకటేష్ నాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నెముక

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అఖిల భారత కాంగ్రెస్ పార్టీకి ఇండియన్ యూత్ కాంగ్రెస్ వెన్నెముకల ఉంటుందని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గుర్తించాలని కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ తెలిపారు. ఆదివారం కడప నగరంలోని యూత్ కాంగ్రెస్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బండి సుమంత్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లా వాసి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జిల్లాలో కొంతమంది నాయకుల చెప్పుడు మాటలు విని కడప జిల్లా యూత్ కాంగ్రెస్ ను కలుపుకోకుండా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సబబు కాదని తెలిపారు. దేశానికి రైతు వెన్నెముక అయితే కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ వెన్నెముకల పనిచేస్తుందని గుర్తించాలన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక ఓట్లు సాధించి కడప జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలుపొందిన సుమంత్ అను నన్ను మరియు అన్ని అసెంబ్లీల అధ్యక్షులను పిలువకుండా సమాచారం ఇవ్వకుండా నిన్నటి దినం నామినేషన్ దాఖలు చేయడం అభ్యర్థులని ప్రకటించడం దేనికి సంకేతం అని ప్రశ్నిస్తున్నాను అని అన్నారు. క్యాడర్ను కలుపుకోకుండా పార్టీని పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న కార్యకర్తలని పక్కన పెట్టడం వ్యక్తిగతంగా మీకేమో తెలియదు గాని కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటున్న మాకైతే దుఃఖాన్ని మిగిల్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందాలి నిజాయితీగా ఎన్నికలకు వెళ్లాలి ఓట్ బ్యాంకు ఎంచుకోవాలి అనే ఉద్దేశం ఉంటే వెంటనే యూత్ కాంగ్రెస్ ను కలుపుకోవాలని సూచించారు.

కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్నను గెలిపించండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బి.కోడూరు మండలంలో ఐయిత్రంపేట పంచాయతీలోని అయ్యవారిపల్లె, అమ్మవారిపేట గ్రామాల్లో ఆదివారం కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి ఏంటో చూపిస్తామన్నారు. పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. ప్రజలను నమ్మించి అధికారం చేపట్టి ప్రజలకు ఎటువంటి అభివృద్ధి చేయని జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి ఇంటికి పంపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పవన్ బాలయ్య, కేశవ, మద్దయ్య మాజీ సర్పంచ్ బాల గురయ్యా, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుందని తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు ఆదివారం కడప నగరంలోని 35వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాల జగన్ పరిపాలన వల్ల నష్టపోయిందని అన్నారు. 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని అన్నారు. ఎంతో ఆలోచన ఉన్న ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమాలు ప్రజలకు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మన్సూర్,జావేద్, విజయ్,పవని,జిలానీ బాషా,ఖాజాపీర్, థౌసిఫ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్థుల సంరక్షనే కాంగ్రేస్ ధ్యేయం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వ ఆస్థుల సంరక్షనే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ప్రొద్దటూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.యం.డి నజీర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పీఎండీ నజీర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సుబ్బ రాయుడు, ఎంపీజే నాయకులు ఎన్.ఎస్ మొహినుద్దీన్, సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఆజం, ఏఐటీయూసీ పట్టణ నాయకులు హరి, మచ్చా శ్రీను, అనిమేల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నజీర్ మాట్లాడుతూ కేంద్రంలోని కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక పోతే రాష్ట్రంలో జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు చిన్నా భిన్నం అయ్యాయన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని, పరిశ్రమలు లేక నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సోమవారం మధ్యాహ్నం 2గంటలకు నామినేషన్ వేస్తున్నట్లు తెలిపా రు. ఈ నామినేషన్ కార్యక్రమానికి నర్రెడ్డి తులసీరెడ్డి, డా.సునీ తలు హాజరౌ తున్నట్లు తెలి పారు. సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యు లు బి.రామయ్య మాట్లా డుతూ నజీర్ను ఇండియా కూటమి ప్రొద్దుటూరు అభ్యర్థిగా ప్రకటించడం హర్షనీయం అన్నారు. దేశంలో నూ, ఇటు రాష్ట్రంలోనూ రాజనీయ విధి విధానాలను ప్రజలు పూర్తిగా పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో అభివృ ద్ధి శూన్యం అన్నారు. పరిశ్రమలు తెచ్చి ప్రాజెక్టులు పూర్తి కాలేదు, రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. జాబ్ క్యాలెండర్ లేదు. గతంలో బీజేపితో పొత్తుపెట్టు కున్న చంద్రబాబు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వక పోవడంతో బీజేపితో తెగదెంపులు చేసుకున్నారు ప్రస్తు తం బీజేపీతో పొత్తు పెట్టుకొని రాష్ట్రంలోని బీజేపి పాల నను తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నల్లధనాన్ని వెలికి తీస్తాం, మేక్ ఇండియా అయితే ఏమి చేయలేని పరిస్థితి మోడిది అన్నారు. ఆయా రాజకీయ పార్టీ విధి విధానాలను గుర్తెరిగి దేశంలోనూ, రాష్ట్రంలోని ప్రజలకు మేలు జరగాలంటే ఇండియా కూటమి తరపున పోటీచేస్తున్న అభ్యర్థులను గెలిపించాలన్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ఒంటిమిట్ట సీతారామ కల్యాణోత్సవం సందర్భంగా భద్రతా చర్యలు

ఉదయం 6 గంటల నుంచి దరిమళ్లింపు చర్యలు

విశాలాంధ్ర-కడప : ఈ నెల 22న ఒంటిమిట్ట శ్రీ సీతా సమేత కోదండరామస్వామి వారి కళ్యాణాన్ని అత్యంత ఘనంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం.. అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికా రులు, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో.. కోదండం ముని కల్యాణోత్సవం రోజున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా.. ఒంటిమిట్ట మీదుగా వెళ్లే అన్నిరకాల వాహనాలను దారి మళ్లించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను కల్పిస్తున్నామన్నారు. కల్యాణ వేదిక సమీపంలో 10 ప్లాట్లు మరియు సలాబాద్ వద్ద 5 ప్లాట్లలో ప్రత్యేక వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విషయంలో వాహనదారులు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సీతారాముల కల్యాణం సందర్భంగా సోమవారం ఉదయం 6 గంటల నుంచి కడప నగరంలోని ఒంటిమిట్ట రోడ్డు, రేణిగుంట రోడ్డులో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయన్నారు. వాహనాల మళ్లింపు అమలు, భక్తుల వాహనాలు తప్ప ఇతర వాహనాలను అనుమతి లేదన్నారు.

వాహనం మళ్లింపు వివరాలు: కడప నుంచి తిరుపతి వెళ్లే వాహనాలు కడప నగరం అలంఖాన్పల్లి ఇర్కాన్ జంక్షన్ నుంచి ఊటుకూరు సర్కిల్, రాయచోటి మీదుగా తిరుపతికి వెళ్లాలి. తిరుపతి నుంచి కడపకు వచ్చే భారీ వాహనాలు, రేణిగుంట నుంచి మళ్లించిన రవాణా వాహనాలు.. రాయచోటి మీదుగా కడపకు చేరుకోవాలి. రాజంపేట వైపు నుంచి వెళ్లే భారీ వాహనాలను రాయచోటి మీదుగా మళ్లిస్తున్నారు. రాజంపేట వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలను సలాబాద్ నుంచి ఇబ్రహీంపేట, మాధవరం వైపు మళ్లించారు.

15 చోట్ల పార్కింగ్ స్థలాల ఏర్పాటు: రాజంపేట వైపు నుంచి వచ్చే ద్విచక్ర వాహనాలను సలాబాద్ సమీపంలోని 5 పార్కింగ్ స్థలాల వద్ద సక్రమంగా పార్కింగ్ చేయాలి. కల్యాణ వేదిక నుంచి కడపకు వెళ్లే మార్గంలో 10 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

యువనేత జగదీష్ సారథ్యంలో చేరికలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ప్రకాశ్నగర్ కాలనీకి చెందిన సుమారు 50 కుటుంబాలు ఆదివారం 4వ వార్డు టీడీపీ ఇన్చార్జి యువనేత సిరిగిరెడ్డి జగదీష్ రెడ్డి సారథ్యంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆది నారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ వీరికి కాషాయం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆదినారాయణరెడ్డి వ్యక్తిత్వం ఆయన అభివృద్ధి మంత్రం పట్ల ఆకర్షితులమై కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జగదీష్రెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం ఆరంభం మాత్ర మేనని త్వరలోనే పెద్ద ఎత్తున చేరికలు ఉండబోతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేకల జగన్ మోహ న్రెడ్డి, టీడీ పీ, బీజేపీ, జనసే న నాయ కు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమనగుత్తిలో ఎన్నికల ప్రచారం: మండల పరిధిలోని హనుమనగుత్తి, బిస్మిల్లాబాద్ గ్రామాలలో ఆదివారం కూటమి అభ్యర్థుల విజయానికై చదిపిరాళ్ల గోపాల్రెడ్డి కూటమి శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రేణులు గోపాల్రెడ్డిని పూలమాల లు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డిని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా భూపేష్రెడ్డిని గెలిపించాలని కోరారు.

కమలాపురం పెద్ద దర్గాను సందర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక దర్గా - ఏ- గఫారియా ఉరుసుఉత్సవాల సోమ వారం నుండి నాలుగు రోజులపాటు ఘనం గా ప్రారంభమవుతాయి. అయితే ఆదివారం దర్గా ఏ గఫారియా దర్గా కడప ఎంపీ అవినాష్ రెడ్డి పెద్ద దర్గా సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కన్వీనర్ ఇస్మాయిల్ సభ్యులతో కలిసి ఎంపీ అవినాష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అంతకుముందే దర్గా దర్గా సంప్రదాయ ప్రకారం అవినాష్ రెడ్డికి శాలువాలు కప్పి దర్గా లోపలి ఘన స్వాగతం పలికారు అనంతరందర్గా పీఠాధిపతులు దర్గా -ఏ -గఫారియా దర్గా యొక్క ప్రాముఖ్యతను వివరించారు అనంతరం ప్రత్యేక పాతిహ నిర్వహించారు. దర్గా కన్వీనర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో సోమవారం నుండి నాలుగు రోజులపాటు నిర్వహించే ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మోహినీ అలంకారంలో జగన్మోహనుడు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : శ్రీ కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఆదివారం ఉదయం మోహినీ అలంకారంలో రాములవారు జగన్మోహనాకా రుడిగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మోహినీ అవతార వృత్తాంతం భాగవతంలో రమణీయంగా వర్ణింపబడింది. దేవతలు, రాక్షసులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించి, దేవతలకు అమృతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కానివారు ఆ మాయలో ఉంటారనీ తనకు ప్రసన్నులైన వారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో రాములవారు ప్రకటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లిలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య

విశాలాంధ్ర-మదనపల్లి :సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రాత్రి మదనపల్లిలో కలకలం రేపింది. మదనపల్లి రూరల్ సిఐ శేఖర్, ఎస్ఐ వెంకటేష్‌ల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మదనపల్లి పట్టణ సమీపంలోని స్థానిక ఈశ్వరమ్మ కాలనీకి చెందిన తుపాకుల శ్రీరాములు ఒక్కగానొక్క కొడుకు తుపాకుల కిషోర్ (28) బెంగళూరులోని టి.సి.ఎస్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. కంపెనీలో సాలరీ తగ్గించారని శుక్రవారం రాత్రి ఇంటికి వచ్చా డు. మనస్థాపంతో శనివారం రాత్రి ఫ్యాన్‌కు తోబుట్టువు చున్నీతో ఉరి వేసుకున్నాడు. తల్లిదండ్రులు ఆలస్యంగా గుర్తించే లోపే అతను బలవన్మరణం చెందాడు. ఇదివరకే ప్రేమ వివాహం జరిగి విడిపోయినట్లు సమాచారం. ఘటన సమాచారం అందుకున్న తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వడదెబ్బ తగిలి ఏఎస్ఐకి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి :తంబళ్లపల్లికి ఎన్నికల విధులకు వెళుతున్న ఏఎస్ఐ సుబ్రహ్మణ్యంకు ఆదివారం వడదెబ్బ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు.ఎన్నికల విధులకు తంబళ్లపల్లికి వెళుతున్న మదనపల్లి ట్రాఫిక్ ఏఎస్ఐ కురబలకోట మండలం, ముదివేడు క్రాస్ వద్దకు వెళ్ళగానే వడదెబ్బ తగలడంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. అదే సమయంలో మదనపల్లికి వస్తున్న లోకేష్ అనే యువకుడు తన కారులో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అతనికి ప్రభుత్వ అధికారులు చికిత్స అందిస్తున్నారు.

ఆదరించండి మరింత అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-రామసముద్రం : వైకాపా అభ్యర్థులను ప్రజలు ఆదరించి ఎన్నికల్లో గెలిపిస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు మండలంలోని మినికి నుండి ద్విచక్ర వాహ నాలలోవైకాపా కార్యకర్తలు ర్యాలీగావచ్చారు స్థానిక చెక్‌పోస్ట్ కూడలిలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిరణ్ కుమార్ రెడ్డిలు ఇద్దరూ మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు గుర్తుంచుకోవాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేశారని చెప్పారు. అంతకుముందు జెడ్పిటిసి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి షాజహాన్ భాష పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు షాజహాన్ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. 2009లో రామచంద్రారెడ్డి చలవతో ఎమ్మెల్యేగా గెలిచి నేడు ధిక్కరిస్తావా అంటూ మండిపడ్డారు. షాజహాన్ భాషకు తాను సరిపోతానని రామచంద్రారెడ్డి లాంటివాళ్ళు అవసరం లేదని తేల్చి చెప్పారు. అభ్యర్థి నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ తాను రైతులేనని తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు

వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి మంచి జరిగింది.. ఆదరించండి

విశాలాంధ్ర- పీలేరు : వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి మంచి జరిగిందిని ఆదరించి మరోమారు వైస్సార్సీపీ పార్టీని గెలిపించాలని వైసీపీ యువ నాయకులు, పెద్దిరెడ్డి కుటుంబ ముద్దుబిడ్డ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం పీలేరులో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా అయ్యప్పరెడ్డి కాలనీ కమటంపల్లి,జేకే నగర్‌లలో ఎన్నికల ప్రచారంలో జగనన్న చేసినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఏంఎల్ఏ అభ్యర్థిగా చింతల రామచంద్రా రెడ్డి,రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ని అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.కార్యక్రమం లో మండలం లోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు జిల్లా మరియు మండల స్థాయి నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

బీఫామ్ అందుకున్న నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు గెలుపును కానుకగా ఇస్తామని హామీ

చరిత్ర సృష్టించాలన్నా తిరగ రాయాలన్నా నల్లారి కుటుంభంతోనే సాధ్యం

విశాలాంధ్ర-పీలేరు:తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బీఫామ్‌ను అందుకున్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బీఫామ్‌ను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరి సహకారం, సమన్వయంతో పనిచేసి సాధారణ ఎన్నికల్లో పీలేరులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు.గతంలో టీడీపీకి పీలేరు కంచుకోట అని ఆ చరిత్ర జరగనున్న ఎన్నికలల్లో తిరగరాయాలని చంద్రబాబు నాయుడు, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఆదేశించినట్లు సమాచారం.

పీలేరు నియోజకవర్గంపై నీవురుగప్పిన నిప్పులా కమ్మేసిన నల్లారి కుటుంబం

పీలేరు నియోజక వర్గంలో అభివృద్ధి,మౌలిక వసతులు,యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం నల్లారి కుటుంభం తోనే సాధ్యమని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్లే అభ్యరి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి, కోడలు డా:షమారెడ్డి అన్నారు.వారు పీలేరు మండలంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రతి ఇంటా తిరిగి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.వారి రాకతో ప్రజలు మహిళలు నీరాజనం పలికారు.వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రోడ్లు,భవనాలు, పాఠశాలలు,సాగు,త్రాగు నీరు పలు అభివృద్ధి పనులు చేసి అందరికి అండగా అభివృద్ధికి చిరునామాగా నిలిచారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులు,వితంతువులకు ఏప్రిల్ నెల నుండి వెయ్యి రూపాయలు పెంచుతూ జులై నెల నాటికి మొత్తం కలిపి ఒకే సారి ఏడు వేల రూపాయలు ఇస్తూ పెన్షన్ పథకంలో పెను మార్పులు తీసుకొస్తున్న నిజాయితీ పరిపాలన అందించే నిత్య శ్రామికుడు, ప్రజా సేవకుడు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరారు.నియోజకవర్గ ప్రజల సంక్షేమం,వెనక బడిన వర్గాల అభివృద్ధి,వైసీపీ ప్రభుత్వంలో మోసపోయిన ప్రజల కోసం నల్లారి సోదరులు కిరణ్, కిషోర్ గెలుపు కోసం నల్లారి కుటుంబం మొత్తం కాలికి బలపం కట్టుకొని ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో నిప్పుల కొలిమిని తలపిస్తున్న ఎండకు సైతం లెక్క చేయకుండా నిత్యం ప్రజల్లో ప్రచారం చేపడుతున్న నల్లారి కుటుంబానికి బ్రహ్మ రథం పడుతున్న ప్రజలు వచ్చే ఎన్నికల్లో మార్పు కోరుకొన్నట్లు తెలుస్తుంది.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

విశాలాంధ్ర-రామసముద్రం : కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరినట్లు మదనపల్లి నియోజకవర్గం ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి మహిళ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని ఎలకపల్లి లోనిపవన్ కుమార్ రెడ్డి స్వగృహంలో వూలపాడు పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పవన్ కుమార్ రెడ్డి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని చెప్పారు రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని చెప్పారు మదనపల్లెలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని పేర్కొన్నారు.

గుర్రంకొండలో పెద్దిరెడ్డి సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మదనపల్లి : మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర జడ్పిటిసి ముక్తార్ సమ్రిన్ ఆర్ వి కె చైర్మన్ జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్రంకొండ మండలానికి అనేక రకాల అభివృద్ధి పథంలో నడిపిన నాయకులు ఎన్నికల బహిరంగ సభ నిర్వహిస్తున్నారని ప్రతి గ్రామం నుంచి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

జడ్పిటిసి తీరు మార్చుకోకుంటే ఖబడ్దార్

మండల టీడిపి అధ్యక్షుడు గౌనివారి విజయకుమార్ గౌడ్ హెచ్చరిక

విశాలాంధ్ర-రామసముద్రం :రామసముద్రం వైకాపా జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి తీరు మార్చుకోవాలని రామసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం మదనపల్లి నియోజకవర్గం ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష పై రామచంద్రారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు షాజహాన్ భాష స్థాయికి నువ్వు తూగ గలవా అంటూ ప్రశ్నించారు ఎన్నికలు సక్రమంగా జరిగి ఉంటే మాజీ జెడ్పిటిసి అయ్యేవాడివని చెప్పారు ఎన్నికలలో వ్యక్తిగత దూషణలు వీడి గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు ప్రజలు ఇప్పటికే వైకాపాను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు ప్రజలు నీవల్ల ఎన్ని కష్టాలు పడ్డారో అందరికి తెలుసని చెప్పారు నడుంపల్లి పంచాయతీలో ఈ ఎన్నికల్లో నీ సత్తా ఏంటో తెలుస్తామంటూ హెచ్చరించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొండూరు నారాయణరెడ్డి చిన్ను స్వామి రాజేష్ కృష్ణంరాజు యాదవ్ శివశంకర్ రెడ్డివారి ప్రదీప్ రెడ్డి అల్తాఫ్ భాషా రమేష్ రెడ్డి శ్రీకాంత్ జయ కుమార్ బిజెపి నాయకులు కృష్ణమూర్తి ఆనంద్ శ్రీనివాసులు ఎంఆర్పిఎస్ నాయకులు గంగాధర్ తెలుగుదేశం పార్టీ బిజెపి ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

ఏపి హంస ఉద్యోగాల హక్కుల కోసం పోరాటం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ఉద్యోగుల హక్కుల సాధన, సమస్యల పరిష్కార కోసం ఏర్పాటైన తమ అసోసియేషన్ తాత్కాలిక ఉద్యోగుల సర్వీసును క్రమబద్దీకరించడంలో ప్రధానపాత్ర పోషించి ఉద్యోగాలను రెగ్యులర్ చేయడం గొప్ప విజయంగా భావిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అరవపాల్ తెలిపారు. కడప నగరం హరిత సమావేశ మందిరంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రాష్ట్ర, జిల్లా, తాలూకా కమిటీ గడవు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసిందన్నారు. ఇటువంటి తరుణంలో జిల్లాల్లో తిరిగి కమిటీని పునః నిర్మాణం చేసుకోవాల్సిన బాధ్యత తమపై ఉన్నందున నేడు కడపకు రావడం జరిగిందన్నారు. పనిచేసే మంచి నాయకత్వాన్ని ఎంపిక చేయాలని భావిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. అయితే తమకున్న ఒత్తిళ్ళు, పని కారణంగా కొంతమేర కాలాతీతం జరిగిందన్నారు. ముఖ్యంగా కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసు రెగ్యులరైజ్ చేయించడం తమకు ప్రధాన అంశంగా మారిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ విషయంగా ప్రధానపాత్ర పోషించి ఒక్క వైద్య ఆరోగ్యశాఖలోనే 2600మంది ఉద్యోగుల సర్వీసులను క్రమబద్దీకరించడం ద్వారా విజయం సాధించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా, తాలూకా యూనిట్లు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజారత్నం, రాష్ట్ర కోశాధికారి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై.శ్రీనివాసులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఎన్నికల అధికారి విజయ్‌కుమార్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజా, కర్నూలుజిల్లా అధ్యక్షులు రఘుబాబు, మహిళా నాయకురాలు పద్మావతితోపాటు వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి.అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ప్రజల ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కడప నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్ భాష అన్నారు ఆదివారం కడప నియోజకవర్గం లోని 21వ డివిజన్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎర్రముక్కపల్లి లోని చౌడమ్మ గుడి వద్ద నుండి22.వ డివిజన్ ఈటే రామచంద్రయ్య ఆధ్వర్యంలో రాజారెడ్డి వీధి బోలా పద్మావతమ్మ బోర్డు వద్దనుండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 21వ డివిజన్ ఎర్రముక్కపల్లి లోని చౌడమ్మ గుడి వద్ద నుండి గడప గడపకు వెళ్లి వైస్సార్సీపీ పార్టీ జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వన్ని ఆకాండ మెజారిటీతో గెలుపించాలని కోరడమైనది.. ఎన్నికల సమయంలో మనంవేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలి , భరోసా కల్పించేలా ఉండాలి. అలాంటి భరోసా వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే ప్రజలకు కలిగింది. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అమలుచేసిన నవరత్న పథకాలతో ప్రతీ ఇంటా వెలుగులు ప్రసరించారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుకలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద, నాడునేడు వంటి పథకాలతో పేదకుటుంబాల చదువుకు భరోసా కలిగింది. వైయస్ఆర్ రైతు భరోసా కింద రైతన్నలకు ఏటా పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందుతోంది.

బిజెపి కన్నా ప్రమాదం కిరణ్

సిఏఏ, ఎన్ఆర్‌సి అమలుతో ముస్లింలకు ఓటు హక్కు దూరం- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి: బిజెపి కన్నా ప్రమాదకరమైన వ్యక్తి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని, సి ఏ ఏ, ఎన్ఆర్సి అమలతో ముస్లింలకు ఓటు హక్కు దూరం అవుతుందని రాష్ట్ర భూగర్భ జనుల జలవరుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మిషన్ కాంపౌండ్ నందు ఎన్నికల ప్రచార బహిరంగ సభను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలకు గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి కల్పించిన కల్పించిన నాలుగు శాతం రిజర్వేషన్ను ఎత్తివేస్తామని స్వయంగా కేంద్ర హెూంమంత్రి అమీషా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందరి ప్రకటించడం జరిగింది అన్నారు దీంతో ముస్లిం అభివృద్ధి వెనుకబాటు గురవుతున్నారు మాజీకి ముఖ్యమంత్రి నారా కిరణ్ కుమార్ రెడ్డి వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి పదవిని కదా ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నీ జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్రాన్ని వెన్నుపోటు పోవడం జరిగిందన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి తీసేసిన తాసిల్దారుని ఎద్దేవా చేశారు.ఇలాంటి వ్యక్తిని డిపాజిట్లు కూడా దక్కకుండా అది ఘోరంగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా కాలువ పూర్తి చేసి ఉపానికి నీరు అందించారని ఇద్దరు ముఖ్యమంత్రులు ఉండి ఈ ప్రాంతానికి ఏం చేశారని అన్నారు. చంద్రబాబు కిరణ్ కుమార్ రెడ్డి ఇద్దరు ఇద్దరే అని కిరణ్ కుమార్ రెడ్డి కి డిపాజిట్లు కూడా ప్రజలు ఇవ్వరని అన్నారు. కరోనా తో రెండేళ్లు నష్టపోయిన ఇక్కడ సంక్షేమ పథకాలు ఆపకుండా సీఎం పాలన కొనసాగించారని అన్నారు.2014లో నూరు పేజీలు మేనిఫెస్టో, 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు ఒక్క హామీ అయిన నిలబెట్టుకున్నారా అని అన్నారు. చంద్రబాబు చెప్పుకోవడానికి చేసింది ఏమీ లేదని అందుకే సత్యవేడు సభలో కూడా నన్ను సీఎంను దూషించారని అన్నారు. మదనపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా నిస్సార్ అహ్మద్ ను, రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు . అనంతరం కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి వెంకయ్య గౌడ్, చిత్తూర్ ఎంపీ రెడ్డప్ప పూతలపట్టు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిషా అహ్మద్ కు బీఫాంలో అందజేశారుఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిరెడ్డి మాట్లాడుతూ మదనపల్లికి అభివృద్ధి కోసం వైద్య కళాశాల బీటీ కళాశాలలో యూనివర్సిటీగా స్థాయి పెంపు హాస్పిటల్లో సౌకర్యాలు గ్రామ సచివాలయాలు నిర్మాణం ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యాలు మెరుగు కృషి చేయడం జరిగిందన్నారు ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి పథకాల అమలు కోసం ప్రత్యేక దృష్టి సాధించామన్నారు అంతేకాక మదనపల్లికి 24 గంటలు తాగిన అందించడానికి టెండర్లకు రావడం జరిగింది అన్నారు పెంచడానికి కృషి చేస్తున్నమన్నారు దీని ద్వారా మన ప్రాంతంలోని అన్ని చెరువులను అందులో నీరు ద్వారా ప్రజలకు ఇంత మేలు చేసిన వైఎస్ఆర్ పార్టీని ఆశీర్వదించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారుఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఏపీ ఎం డిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ మనోజ కిరణ్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి నిషార్ అహ్మద్ జడ్పిటిసి ఉదయ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి మీరు గట్టి రమణ పుంగనూరు వెంకటరెడ్డి యాదవ్ వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక

రాష్ట్రంలో డబుల్ఇంజన్ సర్కార్ ఏర్పాటు

20, 1, 2 వార్డులలో కూటమి శ్రేణుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కూటమి పార్టీలు విజయం సాధించడం ద్వారా రాష్ట్రంలో డబుల్ఇంజన్ సర్కార్ ఏర్పాటు కాబోతోందని మాజీ మంత్రి, జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ ధీమా వ్యక్తం చేశారు. కూటమి శ్రేణులతో కలిసి ఆదివారం ఆమె పురపాలిక పరిధిలోని 20, 1, 2 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మేనిఫెస్టోలోని పథకాల ద్వారా చేకూరు ప్రయోజనాలను వివరించడంతో పాటు ఎమ్మెల్యేగా ఆది, ఎంపీగా భూపేష్‌ల విజయానికి ప్రతి ఒక్కరు తమవంతు సాయం అందించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో టీడీపీ సారధ్యంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన పిదప 18ఏళ్లు పైబడిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ.1500లు చొప్పున ఏడాదికి రూ.18వేలు, తల్లికి వందనం ద్వారా పాఠశాలలకు వెళ్లే విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు, కుటుంబంలో ఎంత మంది పిల్లలు బడికి వెళితే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పు న తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. మహిళల కోసం అనేక పథకాలు పొందుపరిచారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి

విశాలాంధ్ర – చెన్నూరు : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమం అభివృద్ధి జరుగుతుందని మండల క్లస్టర్ ఇంచార్జి బుజ్జన్న పేర్కొన్నారు. కమలాపురం టిడిపి ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రామనపల్లె పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా చెన్నూరు క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జన్న మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రు" మరియు దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు, భూమి ఉన్న ప్రతి రైతుకు సంవత్సరానికి 20000 రు" తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, బీసీ సెల్ పార్లమెంటరీ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం, బూత్ ఇంచార్జ్ భవాని ఆచారి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిక

విశాలాంధ్ర – మైదుకూరు : బ్రహ్మంగారిమఠం మండలానికి చెందిన వైకాపా నాయకులూ శ్రీయపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి, గోవిందపల్లి శీరాములు, అంకిరెడ్డి పల్లె కొండ రెడ్డి, అన్నపురెడ్డి సురేంద్రారెడ్డి, బోరెడ్డి పురుషోత్తం రెడ్డి, లింగం దిన్నె ఓబుల్ రెడ్డి, దేవర్ల చక్రవర్తి, పగినేని పోతులూరి, భద్రయ్య, రమణయ్య, పుట్టాల శివ యాదవ్ , దస్తగిరి తదితరులు మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు సమక్షంలో టీడీపీ లోకి చేరినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుబ్బా రెడ్డి, పోలి రెడ్డి, రామ చంద్ర నాయుడు, రవీంద్రా రెడ్డి ,సాంబ శివ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగయ్య, గంగరాజు, మాధవ రెడ్డి, మేకల బాబు, నాగేంద్ర, సుబ్రహ్మణ్యం, పట్టాభి , కొండపల్లి ఉమాకాంత్, శేషగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

పసుపుల ఇంట జన్మదిన వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక 5వ వార్డు పరిధిలోని టీడీపీకి చెందిన పసుపుల రమేష్‌రెడ్డి కుమారుడు రోహిత్ శివకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ చిరంజీవి రోహిత్ చేత కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించడంతో పాటు దీవెనలు అందించారు. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల కార్యకర్తలు హాజరై చిరంజీవి రోహిత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో చదిపిరాళ్ల సీతమ్మ, చదిపిరాళ్ల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం సీఎం జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ములోని పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సీఎం జగన్ కె సాధ్యపడుతుందని మండల ఎంపిపి చెరెడ్డి సావిత్రి పెద్ద ముడియం మాజీ ఎంపిపి పొన్నపు రెడ్డి గిరిధర్ రెడ్డి, నేత చెరెడ్డి చెన్నకేశవ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం మండలంలోని దొడియం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా సావిత్రి, గిరిధర్ రెడ్డి, చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేనంత అభివృద్ధి సీఎం జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి ని అడ్డుకోవడానికి ప్రతిపక్షం ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆరోపించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగనకే చెందుతుందని పేర్కొన్నారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి కి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు కు ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమం లో పొన్నపురెడ్డి శివారెడ్డి, జడ్పీటీసీ మహాలక్ష్మి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి,చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి,మోహన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శివగురివి రెడ్డి రామాంజినేయ యాదవ్,వినయ్ కుమార్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటాం: చైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్ కుటుంబ సభ్యులకు వడ్డెర సామాజిక వర్గీయులు రుణపడి ఉంటామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. స్థానిక బాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో ఆదివారం వడ్డెర వర్గీయుల ఆత్మీయ సమావేశానికి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ కుటుంబ సభ్యులకు వడ్డెర సామాజిక వర్గీయులు పెట్టికోట అన్నారు. అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ వివిధ రకాల ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలకి 4045 వేలకోట్ల రూపాయలను ప్రభుత్వ పథకాల ద్వారా అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికలలో వడ్డెర సామాజిక వర్గ ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని అఖండ మెజారిటీ అందించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను మళ్లీ ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డిల మన ఓటు బటన్ నొక్కి ఎన్నిక చేసుకుందామని పిలుపునిచ్చారు.వై యస్ ఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం కార్యదర్శి ద్రేరంగుల ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గీయులు తమ అమూల్యమైన ఓటును జగన్ సార్ కు అవినాష్ రెడ్డిలకు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. పులివెందుల జేసీయస్ కన్వీనర్ చంద్ర మౌళి మాట్లాడుతూ వడ్డెర సామాజిక వర్గం పులివెందులలో ఓటు వై వైయస్సార్ సీపీ కి వేసి గెలిపించాలని తెలిపారు వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ విభాగ అధ్యక్షులు బత్తల వెంకటరమణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చరిత్రను సృష్టిస్తూ విజయాన్ని అందుకుంటుందని వడ్డెర్లంద రూ అందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. మాజీ డిఎస్పి వైఎస్ఆర్సిపి నాయకులు వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర సామాజిక వర్గ ప్రజలు సీఎం జగన్ వెంట ఉన్నారని వైయస్సార్సీపి పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ వైఎస్ఆర్సిపి కార్యదర్శి హాలు గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ జై జగన్ జై అవినాష్ అంటూ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు కార్యక్రమం లో పులివెందుల వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు రామరాజు వెంకటస్వామి కొండయ్య అమర్ మునీంద్ర లోకేష్ సిద్ధగురుడు వేంపల్లి చక్రాయపేట పులివెందుల తొండూరు లింగాల సింహాద్రిపురం వేముల పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని వైఎస్సార్ ఉలిమెల్ల లేక్‌ఫ్రంట్‌లో వారాంతపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పరిపాలనాధికారి సుధాకర్ పర్యవేక్షణలో మాస్టర్ కిషోర్, కిషోర్ డ్యాన్స్ అకాడమీ, కడప వారి శిష్య బృందం ఆధ్వర్యంలో జానపద మరియు వెస్ట్రన్ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వస్తావా జానకి వంగ తోటకి, లాలాగూడా అంబరు పేట మల్లే పల్లి మలక్ పేట టిల్లు అన్న %ఇజీ% పెడితే టిల్లా టిల్లా ఆడాలా, నువ్వు నవ్వుకుంటూ వెళ్లిపోమాకే నా గుండెనేమో గిల్లి పోమాకే, హే కళ్లజోడు కాలేజీ పాప జూడు తదితర పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ కిషోర్, పరిపాలనా అధికారి సుధాకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రికవరీ సిబ్బంది వేధింపులు ఆపాలి

-రేయింబవళ్ళు బెదిరింపులు భరించలేకున్నాం

-బాధితుడు నాదెళ్ల లోకేష్

విశాలాంధ్ర-కడప లీగల్ : హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తీసుకున్న పాపానికి రికవరీ సిబ్బంది వేధింపులు భరించలేకున్నానని నగరంలోని ఓం శాంతి నగరకు చెందిన ఎన్. లోకేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. తాను 10 సంవత్సరాల క్రితం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ క్రెడిట్ కార్డు తీసుకుని, క్రమంగా డబ్బులను తిరిగి చెల్లించే వాన్ని. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉండడంతో గత 2 నెలల నుంచి చెల్లింపులు చేయలేదన్నారు. దీంతో నగరంలోని ఎర్రముక్కపల్లె కి చెందిన శ్రీ ఫైనాన్స్ అసోసియేట్స్‌కు చెందిన కలెక్షన్ ఏజెంట్స్ వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో జగదీష్, వంశీ, సురేష్, శ్రీనివాస్‌లు రేయింబవళ్ళు ఇంటి వద్దకు వస్తున్నారన్నారు. తాను లేని సమయంలో మహిళలతోనూ గట్టిగా మాట్లాడుతూ బెదిరిస్తున్నారని చెప్పారు. చట్ట ప్రకారం వెళ్ళాలని, న్యాయ బద్దంగా సమయం కావాలని కోరినా వారు లెక్కచేయడం లేదన్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని లేకుంటే తనకు ఆత్మహత్య శరణ్యమని బాధితుడు వాపోయాడు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 31వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వైకాపా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిలు పాల్గొన్నారు. వారికి కౌన్సిలర్ బలిమిడి చిన్న రాజా మరియు వైకాపా నాయకులు ధనియాల గంగిరెడ్డిలు ఘణంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రొద్దుటూరులో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అయితేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, మీకు మీ కుటుంబానికి తమ ప్రభుత్వం వల్ల మేలు జరిగి ఉంటేనే తమకు ఓటేయాలని అభ్యర్థించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను 98శాతం నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.